Press Note : డా బిఆర్ఏయూ పరిధిలో 19 అనుబంధ డిగ్రీ కళాశాలల్లోప్రథమ సంవత్సరపు(2022`23) ప్రవేశాలకు అనుమతి నిలుపుదల ఎచ్చెర్ల (16-09-2022): డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలోని 19 అనుబంధ డిగ్రీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం ప్రవేశాలను ఈ విద్యాసంవత్సరంలో 2022-23 నిలుపుదల చేసినట్లు 'వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య సిహెచ్.ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ, రాష్ట ఉన్నత విద్యా మండలితో పాటు డా.బిఆర్ఏయూ నియమించిన కమిటీల నివేదికల ప్రకారం, ఆయా కళాశాలల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘన మరియు మౌలిక వసతులలో లోపాలు కారణంగా, ఈ విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్స్‌కు అనుమతించరాదని ఈ నెల 12వ తేదీన డాక్టర్ బిఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య నిమ్మ వెంకటరావు అధ్యక్షతన జరిగిన పాలకమండలిలో తీర్మానం జరిగింది. ఈ తీర్మానానికి ఆం.ప్ర. ఉన్నతవిద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆమోదం తెలిపారు. వాటి వివరాలు....

2022-23 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల నిలుపుదల చేసిన డిగ్రీ కళాశాలలివే:

1. నారాయణదొర డిగ్రీ కళాశాల` కాశీబుగ్గ
2. ఎస్‌విఎస్ డిగ్రీ కళాశాల`చిలకపాలెం
3. కరిమి నారాయణ`అప్పలనాయుడు డిగ్రీ కళాశాల` వెదుళ్లవలస
4. అక్షర డిగ్రీ కళాశాల` కంచిలి
5. శ్రీ సాయి డిగ్రీ కళాశాల ` సరుబుజ్జిలి
6. సిద్ధార్థ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఆర్ట్స్ ` హరిపురం
7. శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల ` వంగర
8. పిపిఆర్'ఎస్ కౌముది డిగ్రీ కళాశాల ` శ్రీకాకుళం పట్టణం
9. శాంతినికేతన డిగ్రీ కళాశాల ` రణస్థలం
10. ఆదిత్య డిగ్రీ కళాశాల ` శ్రీకాకుళం పట్టణం
11.మథర్ థెరీసా డిగ్రీ కళాశాల ` టెక్కలి
12. శ్రీ సాయి శిరీషా డిగ్రీ కళాశాల` కాశీబుగ్గ
13. గంటా నారాయణరావు డిగ్రీ కళాశాల` రాజాం
14. శ్రీ విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల` టెక్కలి
15. ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాల` నరసన్న పేట
16. సాహితీ శ్రీ డిగ్రీ కళాశాల ` మెళియాపుట్టి
17. ఎస్‌బిఎస్‌వైఎం( ఆన్ ఎయిడెడ్) డిగ్రీ కళాశాల ` కాశీబుగ్గ
18. గాయిత్రి డిగ్రీ కళాశాల ` హిరమండలం
19. కృష్ణసాయి డిగ్రీ కళాశాల ` సోంపేట

విద్యార్థుల ప్రయోజనార్థం ఈ వివరాలను యూనివర్శిటీ వెబ్ సైట్(www.brau.edu.in)లో కూడా ఉంచినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ప్రస్తుతం ఆయా కళాశాలల్లో ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులకు ఈ నిర్ణయం వలన ఎటువంటి ఇబ్బందులు లేవని, కళాశాల అనుబంధ గుర్తింపు కొనసాగుతుందని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు